ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

బోథ్ : మండల కేంద్రానికి చెందిన రావుల శంకర్ ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా గురువారం పట్టభద్రుల ఎంఎల్సి అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు, సమాజానికి చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. తాను అధ్యాపకునిగా, అసిస్టెంట్ ప్రొఫెసర్‌గానే కాకుండా విన్నర్స్ పబ్లికేషన్స్ ఏర్పాటు చేసి వేల మందికి సేవలందించానన్నారు. పట్టభద్రుల ఓటరు నమోదు నవంబర్ ఆరో తేది వరకు ఉన్నాయన్నారు. పట్టభద్రులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మొదటి ప్రాధాన్యత ఓటుతో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి బలిరాం జాదవ్, ఉపాధ్యాయులు అల్లం సాయికృష్ణ, గొడిసెల రమణాగౌడ్, సురేష్ వైద్య, రమేష్ బాబు, ప్రశాంత్‌కుమార్, ఆర్‌టీవీ ప్రసాద్, అప్పాల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కరిపె శ్రీనివాస్, సంతోష్ పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-మందమర్రి

భీమారం మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన రాంటెంకి రాజేష్(20) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం..స్నేహితుడు నాగరాజుతో కలిసి తాండూర్ మండలం బోయపల్లి వెళ్లి ఇంటికి వెళుతున్న క్రమంలో బుధవారం అంగడీబజార్ సర్వీస్ రోడ్డు వద్ద రాజేష్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి ఆటో ఢీకొట్టింది. దీంతో రాజేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం బెల్లంపల్లి ప్రభుత్వాసుపత్రికి అక్కడ నుండి మంచిర్యాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో రాజేష్ మృతి చెందాడు. మృతుని తండ్రి పోషం ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



ముల్కల గ్రామ వాసికి డాక్టరేట్



నవతెలంగాణ- వేమనపల్లి

ముల్కలపేట గ్రామానికి చెందిన కామెర లక్ష్మి, నారాయణ కుమారుడు కామెర పురుషోత్తం కామెర పురుషోత్తం హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. 'తెలంగాణలో భావ కవిత్వం వస్తువు శిల్పం' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకుగాను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. పురుషోత్తం విద్యాభ్యాసమంతా కేంద్రీయ విశ్వవిద్యాలయంలో జరిగింది. యుజీసి నిర్వహించిన నెట్, జెఆర్ఎఫ్ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణుడయ్యాడు. ఇటీవల తెలంగాణ గవర్నమెంట్ నిర్వహించిన పోటీ పరీక్షలలో ఒకేసారి నాలుగు ఉద్యోగాలు సాధించిన ఆయన నిర్మల్ జిల్లాలోని జ్యోతి బాపూలే కళాశాలలో డిగ్రీలెక్చరర్‌గా ఉద్యోగం పొందారు. ఈయన డాక్టర్ భూక్య తిరుపతి పర్యవేక్షణలో తన పరిశోధన కొనసాగించారు. డాక్టరేట్ పొందిన సందర్భంగా తల్లిదండ్రులు, గురువులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, పిల్లలమర్రి రాములు, ఆచార్య గోనా నాయక్, పమ్మి పవన్ కుమార్, అధ్యాపకులు, బంధుమిత్రులు, స్నేహితులు పురుషోత్తంకు శుభాకాంక్షలు తెలిపారు.

వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణకు యువత ముందుకు రావాలి



నవతెలంగాణ - కాసిపేట

వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణకు యువత ముందుకు రావాలని డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ పేర్కొన్నారు. గురువారం వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యంపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అక్టోబర్ 2 నుండి 8 వరకు జాతీయ వన్యప్రాణుల వారోత్సవాలను జరుపుకుంటున్నామన్నారు. దేశంలో 600 పైచిలుకు వన్యప్రాణుల అభయారణ్యాలు, 106 జాతీయ ఉద్యానవనాలు ఉన్నాయన్నారు. వన్యప్రాణుల సంరక్షణకు అభయరణ్యాలు, జాతీయ ఉద్యానవనాలు చేస్తున్న కృషిని వివరించారు. వన్యప్రాణులను వేటగాళ్ల నుండి, వాతావరణ మార్పుల నుండి చాలా తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. అటవీ ప్రాంతానికి వస్తున్న పులులు, రాబందుల సంరక్షణ, వాటి అవాసాలను పాడు చేయకుండా బాధ్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన ఐశ్వర్యకు మొదటి, సంధ్యారాణికి రెండవ, సహస్రకు మూడవ బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బీవో శ్రీధర్, కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపకులు సురేష్, వెంకటస్వామి, అంజనీప్రసాద్, రమేష్, చిరంజీవి, చంద్రశేఖర్, భాగ్యలక్ష్మి, సత్తమ్మ పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రీలకు ఇస్తున్న నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ నాగేంద్రం అన్నారు. జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘ భవనంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకిషన్ అధ్యక్షతన 15 రోజులు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజుల పాటు కొనసాగే శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిజజీవితంలో శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణ తర్వాత ఇచ్చే సర్టిఫికెట్ ఇతర దేశాల్లో కూడా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో న్యాక్ అసిస్టెంట్ ఇన్స్‌పెక్టర్ శంకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కమలాకర్ పాల్గొన్నారు.

కాటమయ్య సురక్ష కిట్లపై అవగాహన



నవతెలంగాణ-లక్షెట్టిపేట

మండలంలోని ఎల్లమ్మ గుడి వద్ద గౌడ సంఘ సభ్యులకు కాటమయ్య సురక్ష కిట్లపై అవగాహనను లక్షెట్టిపేట ఎక్సైజ్ సీఐ నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ వృత్తి అంటేనే రక్షణ లేని పని అని, ఎన్నో ఒడిదుడుకులు ప్రమాదాలు పొంచి ఉంటాయన్నారు. ప్రమాదాల నివారణ కోసం ప్రభుత్వం కాటమయ్య సురక్ష కిట్‌ను తీసుకువచ్చిందన్నారు. కార్యక్రమంలో కాటమయ్య సురక్షి కిట్ ఇన్‌చార్జి తిరుపతి, ఎక్సైజ్ సిబ్బంది, గౌడ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ఆదిలాబాద్‌టౌన్: పట్టణంలోని చిలుకూరి లక్ష్మి గార్డెన్ సమీపంలో భిక్షాటన చేసే వ్యక్తి చనిపోయినట్టు మావల ఎస్ఐ విష్ణువర్ధన్ తెలిపారు. అనారోగ్య సమస్యలతో చనిపోయి ఉంటాడని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అతని వయస్సు సుమారుగా 50 వరకు ఉంటుందని, మృతదేహాన్ని రిమ్స్ మార్చురీలో ఉంచామని తెలిపారు. ఎవరైన గుర్తు పడితే 8712659925 నంబరును సంప్రదించాలని సూచించారు.

గాయపడ్డ ఉపాధ్యాయునికి పరామర్శ

బోథ్: మండలంలోని సొనాల గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు తుల సదానందం ఇటీవల ఇంట్లో ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోవడంతో చేతు విరిగిపోయింది. గురువారం ఎంపి గోడం నగేష్ ఆయనను పరామర్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు తుల శ్రీనివాస్, మురళీ, రాజేశ్వర్, అభిలాష్ పాల్గొన్నారు.

పల్లెలకు పైసలొచ్చాయ్..!

- జిల్లాకు రూ.5కోట్ల ఎస్ఎఫ్‌జీ నిధులు విడుదల
- ట్రాక్టర్ కిస్తీలు..మల్టీపర్పస్ వర్కర్లకు వేతనాలు
- జనాభా ప్రకారం కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం
- ఇబ్బందులు పడుతున్న పంచాయతీలకు కాస్త ఉపశమనం

నిధుల లేమితో అవస్థలు పడుతున్న పంచాయతీలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఎస్ఎఫ్‌జీ (స్టేట్ ఫైనాన్స్ గ్రాంట్స్) నిధులను విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఖాతాల్లో డబ్బులు లేక..ట్రాక్టర్ కిస్తీలు చెల్లించలేక సతమతమవుతున్న పల్లెలకు కాస్త ఉపశమనం కలిగించింది. రూ.5కోట్లు ఎస్ఎఫ్‌జీ నిధులు విడుదల చేయడంతో ట్రాక్టర్ కిస్తీలు చెల్లించడంతో పాటు వేతనాలు రాక ఆర్థికంగా సతమతమవుతున్న మల్టిపర్పస్ వర్కర్లకు ఒక నెల వేతనం అందించనుంది. దీంతో దసరా పండుగ ముందర ఈ నిధులు ఖాతాల్లో జమ కావడం వారిలో ఆనందాన్ని నింపుతోంది. వీటితో పాటు పేరుకుపోయిన విద్యుత్తు ఛార్జీలను సైతం చెల్లించేందుకు ప్రభుత్వం డబ్బులు అందించడంతో పాత బకాయిలు చెల్లించేందుకు ఆస్కారం ఏర్పడింది. దీంతో నెలల తరబడి నిధులు రాక నీరసించిన పల్లెలకు రాష్ట్ర ప్రభుత్వం కాస్త ఉపశమనం కలిగించిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం ఎట్టకేలకు పంచాయతీలకు నిధులు విడుదల చేసింది. గతేడాది కొన్ని నెలల విరామం అనంతరం ఈ ఏడాది మార్చిలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.6కోట్లను పంచాయతీల ఖాతాల్లో జమ చేసింది. దీంతో అప్పటికే పెండింగ్‌లో ఉన్న పాత బకాయిలను చెల్లించేందుకు అవకాశం ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం నిధులు అందజేయకపోవడం మూలంగా గ్రామాల్లో పాలన అస్తవ్యస్తంగా మారింది. చిన్న పంచాయతీలు కనీసం ట్రాక్టర్ కిస్తీలు సైతం చెల్లించలేని పరిస్థితి ఉండటంతో ఫైనాన్స్ కంపెనీలు వాటిని తీసుకెళ్లే పరిస్థితి వచ్చింది. వెయ్యి లోపు జనాభా కలిగిన 200 పంచాయతీలు ఈ పరిస్థితి ఎదుర్కోవడంతో పరిస్థితి గమనించిన సర్కారు వాటిని చెల్లించేందుకు ముందుకొచ్చింది. ఒక్కో ట్రాక్టర్‌కు సుమారు రూ.60వేల నుంచి రూ.70వేల వరకు చెల్లించాల్సి రావడంతో వాటిని నిర్వహించడం కష్టతరంగా మారింది. దీంతో ప్రభుత్వం ప్రస్తుతం ఒక్కో ట్రాక్టర్ కిస్తీ చెల్లించేందుకు రూ.27వేల నుంచి రూ.30వేల వరకు అందజేసింది. మరోపక్క విద్యుత్తు ఛార్జీలు సైతం చెల్లించలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్న అనేక పల్లెలకు సైతం నిధులు విడుదల చేయడంతో వాటికి వెలుగొచ్చినట్లయింది. మరోపక్క 3వేల నుంచి 8వేల వరకు జనాభా కలిగిన 14 పంచాయతీలకు రూ.75వేల చొప్పున నిధులు అందించనుంది. వీటితో పాటు మరో నాలుగు మేజర్ పంచాయతీలు బోథ్, ఇచ్చోడ, ఉట్నూర్, ఇంద్రవెల్లిలకు రూ.లక్ష చొప్పున నిధులను కేటాయించింది. దీంతో ఆయా పంచాయతీల్లో పేరుకుపోయిన వివిధ రకాల సమస్యల పరిష్కారానికి ఈ నిధులు కాస్త ఉపశమనం కలిగించనున్నాయి. కానీ అనేక సమస్యలు వేధిస్తుండటంతో పంచాయతీలకు మరిన్ని నిధులు రావాల్సిన అవసరముందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

కార్మికులకు నెల వేతనం..!

గత మూడు నెలలుగా వేతనాలు రాక కుటుంబ పోషణ కష్టంగా మారి అవస్థలు పడుతున్న మల్టిపర్పస్ వర్కర్లు(పారిశుధ్య కార్మికులు)లకు ప్రభుత్వం నెల వేతనం అందించేందుకు ముందుకొచ్చింది. నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో అప్పులు తీసుకొచ్చి కుటుంబాలను నెట్టుకొస్తున్న కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా ప్రభుత్వం జిల్లాకు అందించిన రూ.5కోట్ల నిధుల్లోనే 3వేల జనాభా కంటే తక్కువగా ఉన్న పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు ఒక నెల వేతనం అందించేందుకు ముందుకొచ్చింది. దీంతో దసరా పండగ ముంగిట కార్మికులకు కాస్త ఆర్థిక ఉపశమనం లభించనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పల్లెల్లో నెలల తరబడి నిధులు రాకపోవడంతో పాలన కుంటుపడుతోంది. ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సొంత డబ్బులు వెచ్చించి వివిధ రకాల వస్తువులు కొనుగోలు చేస్తూ నెట్టుకొస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా దృష్టిసారించి పల్లెలకు మరిన్ని నిధులు కేటాయించి దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని పల్లెవాసులు కోరుతున్నారు.

నిధులను ఖాతాల్లో జమ చేస్తాం :

శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి, ఆదిలాబాద్

రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు నిధులు అందజేసేందుకు రూ.5కోట్లు అందించింది. వీటితో ట్రాక్టర్ కిస్తీలు, విద్యుత్తు ఛార్జీలు చెల్లించేందుకు ఉపయోగపడుతాయి. పారిశుధ్య కార్మికులకు సైతం నెల వేతనం అందిస్తాం. ప్రభుత్వం విడుదల చేసిన నిధులు జనాభా ప్రకారం ఆయా పంచాయతీల ఖాతాల్లో జమ చేస్తాం.





ఫ్యామిలీ కార్డు పైలెట్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



నవతెలంగాణ-కాసిపేట

ప్రభుత్వం చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని లంబాడితండా(కె)లో నిర్వహిస్తున్న సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించడంలో భాగంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ కొరకు పైలెట్ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. పైలెట్ ప్రాజెక్టు కొరకు మంచిర్యాల నియోజకవర్గంలో దండేపల్లి మండలం అల్లిపూర్, బెల్లంపల్లి నియోజకవర్గంలో కాసిపేట మండలం లంబాడితండా(కె), చెన్నూర్ నియోజకవర్గంలో చెన్నూర్ మండలం సంకారంతో పాటు ఒక్కొక్క నియోజకవర్గంలోని ఒక్కొక్క మున్సిపాలిటీలో ఒక్కొక్క వార్డు చొప్పున ఎంపిక చేసి ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులను నియమించామని పేర్కొన్నారు. 5 రోజుల పాటు జరిగే ఈ సర్వే పూర్తయిన తర్వాత ఈ నెల 9న వివరాలను పరిశీలించి నిర్ణీత ప్రొఫార్మాలో పొందుపరిచి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒక కార్డు ఉంటుందని, కుటుంబంలోని ప్రతి సభ్యుడికి ఒక ప్రత్యేక నంబర్ కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అన్నింటికీ ఒకే కార్డు అనుసంధానమై ఉంటుందని తెలిపారు. సర్వే ప్రక్రియలో భాగంగా ప్రజల నుండి ఒకేసారి పూర్తి వివరాలు సేకరించాలని, రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారి నుండి వివరాలు సేకరించాలని, కుటుంబంలో వయస్సు రీత్యా పెద్ద వారైన మహిళను కుటుంబ పెద్దగా నిర్ణయించి మిగిలిన వారిని ఆ వ్యక్తితో కలిగిన సంబంధంతో సహా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. వివరాల నమోదులో ఏమైన సందేహాలు ఉన్నట్లయితే బృంద సభ్యులు వారి పరిధిలో గల మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓతో సంప్రదించాలని తెలిపారు. ఉమ్మడి కుటుంబంలో పెండ్లి అయిన వారు ఉంటే వేరుగా నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం అందించనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని, ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా సర్వే చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో పైలెట్ ప్రాజెక్టు సర్వేపై ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించి, సర్వే సమయంలో అందుబాటులో ఉండేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణసింగ్, ఎంపీవో షేక్ సఫ్దర్ అలీ, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీనారాయణ, పంచాయితీ కార్యదర్శులు విద్యాసాగర్, నరేశ్, కీర్తి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన మాజీ సర్పంచ్ కోరెంగ సుంకట్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ పడ్వాల్ గోపాల్ సింగ్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మాజీ మండల అధ్యక్షుడు జుగ్నాక్ భారత్‌తో పాటు మండలంలోని పొల్లుగూడ, లింగాపూర్, అందుగూడ తదితర గ్రామాలకు చెందిన 60 మంది పటేళ్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు అవుతోందని, ఇంద్రవెల్లి మండల పరిసర గ్రామీణ ప్రాంతంలో కోట్ల రూపాయలతో రోడ్లు, మురికి కాలువలు నిర్మించామని తెలిపారు. నీటి ఎద్దడి గ్రామాలను గుర్తించి బోరువెల్స్ వేసి తాగు నీటి సమస్యను తీర్చామన్నారు. దశల వారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.



రైతులు అసౌకర్యాలకు గురికాకుండా చర్యలు

- కలెక్టర్ రాజర్షి షా
- పత్తి కొనుగోళ్లపై సమీక్షా సమావేశం
- కనీస ధర క్వింటాల్‌కు రూ.7521



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గతంలో పత్తి కొనుకోళ్ల సమయంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని, రైతులకు ఎలాంటి అసౌకర్యాలకు తావులేకుండా ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. వానాకాలం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 -25 పత్తి కొనుగోళ్ల సన్నద్ధత, ముందస్తు ఏర్పాట్లపై ప్రజాప్రతినిధులు, అధికారులు, జిన్నింగ్ మిల్ యజమానులు, రైతు సంఘాల నాయకులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ సీజన్ 2024-25కు సంబంధించి పత్తి కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలని, తాగునీరు, టెంట్, కుర్చీలు రైతుల కొరకు ఏర్పాటు చేయాలని, హెల్ప్‌లైన్, మార్కెట్‌లో సిబ్బంది లోటు లేకుండా చూడాలని, రోడ్ల మరమ్మత్తులు చేయించాలని సమావేశానికి హాజరైన రైతు సంఘాల నాయకులు, జిన్నింగ్ మిల్ యజమానులు కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తికి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.7521 ఉందని, నాణ్యత ప్రమాణాలు పాటించి 8 శాతం తేమ మించకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. జిల్లాలో ఆదిలాబాద్ అర్బన్, రూరల్, బోథ్, సొనాల, నేరడిగొండ, పొచ్చెర, ఇంద్రవెల్లి, నార్నూర్, ఇచ్చోడ, జైనథ్, బేలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సీజన్ ప్రారంభానికి ముందు సన్నాహక ఏర్పాట్లను జిల్లా వ్యవసాయ అధికారి, ఖరీఫ్ సీజన్‌లో పత్తి సాగు చేసిన రైతులందరికీ సవివరమైన, రైతుల వారీగా గ్రామాల వారీగా డేటాను సిద్ధం చేయడానికి వ్యవసాయ విస్తరణ అధికారితో కలిసి పని చేయాలన్నారు. డేటాలో ప్రతి రైతు సాగుచేసిన విస్తీర్ణం, ఆశించిన పత్తి ఉత్పత్తి, రైతు తమ పత్తిని మార్కెట్‌కు తీసుకురావడానికి ప్రణాళిక వేసుకున్న తేదీని పొందుపరచాలన్నారు. విక్రయం ద్వారా వచ్చిన మొత్తాన్ని కౌలు రైతులకు ఆన్‌లైన్ బదిలీల ద్వారా మాత్రమే చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆదిలాబాద్, బోథ్ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. రైతుల కొరకు కేంద్రాలలో భోజన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఎవరు అసౌకర్యానికి గురికాకుండా సౌకర్యాలు కల్పించి కొనుగోళ్లు చేపడుతామని పేర్కొన్నారు. సమావేశంలో ఎస్పీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, అదనపు ఎస్పీ సురేందర్, సబ్ కలెక్టర్ యువరాజ్ పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తాం



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

పది సంవత్సరాల కేసీఆర్ హయాంలో ఒక్క నూతన రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల మంజూరుకు నిర్ణయించిందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఆంజి, వాల్గొండ, హీరాపూర్, భీంజీతండా, పిట్టబొంగరం గ్రామాలలో నూతన అదనపు రేషన్ దుకాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమ కోసం కృషి చేస్తుందన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తామన్నారు. పేద కుటుంబం నుండి వచ్చిన తనకు పేద ప్రజల సమస్యలేంటో తెలుసని, గ్రామ ప్రజలు పడుతున్న కష్టాలను చూసి అదనపు రేషన్ దుకాణాలను మంజూరు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని నెరవేర్చామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రూ.500 గ్యాస్ అందిస్తున్నామన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. త్వరలో ఇంద్రవెల్లి నుండి వడగావ్, జెండాగూడ గ్రామం వరకు రోడ్డు వేస్తామని తెలిపారు.

మాధవి వైన్స్‌పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-మంచిర్యాల

ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు మద్యం తాగడం మానుకునే విధంగా ప్రమాణాలు చేయడం హర్షణీయమని, నియోజకవర్గ పరిధిలో కల్తీ మద్యం అమ్ముతున్న మాధవి వైన్స్‌పై చర్యలు తీసుకోవాలని ఆరిజన్ డెయిరీ సీఈఓ శెజల్ అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మంచిర్యాలలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నడుపుతున్న మాధవి వైన్స్‌ను అబ్కారీ శాఖ అధికారులు తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ వైన్స్‌లో కల్తీ మద్యం అమ్ముతున్నారని, దాని వల్ల పేద ప్రజల ప్రాణాలు పోయే ప్రమాదముందని తెలిపారు. మద్యం ప్రియులకు కిక్కు ఎక్కే విధంగా స్పిరిట్‌ను కూడా కలుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు. ఆమె వెంట ఆరిజిన్ డెయిరీ సిఈఓ ఆదినారాయణ, ఆళ్ల వంశీ కృష్ణ, ఆర్‌టీఐ ఫోరమ్ జిల్లా కమిటీ సభ్యులు రేఖా ప్రియదర్శిని, ఆర్గనైసింగ్ సెక్రటరీ హరికృష్ణ పాల్గొన్నారు.

ఎడ్‌బిడ్‌లో పత్తి సాగుపై రైతుకు అవగాహన

నవతెలంగాణ-ముథోల్



మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో రైతులు బెజ్జంకి సూర్యచందర్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి అనే రైతులు తమ భూముల్లో రాయల్ సీడ్స్‌కు చెందిన జయభేరి, రణధీర్, బీజీ 2 పత్తి విత్తనాలు ఖరీఫ్‌లో విత్తారు. పత్తి పంట ఏపుగా పెరిగి కాయలు అధికంగా ఉన్నాయి. దీంతో రాయల్ సీడ్స్ కంపెనీ ప్రతినిధులు రైతు పంట క్షేత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుండి వచ్చిన రైతులు ఈ పత్తి పంటను పరిశీలించి, రైతుల నుండి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాయల్ కంపెనీ రీజినల్ మేనేజర్ యాకుబ్ అలీ, ఏరియా మేనేజర్ కిషన్, సెల్స్ ఆఫీసర్ విశ్వంబర్, మారుతి, రాజేందర్ ప్రసాద్, అశోక్, రైతులు పాల్గొన్నారు.

మంచినీటి శిక్షణ కార్యక్రమం

నవతెలంగాణ-నేరడిగొండ



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మంచినీటి సరఫరా సహాయకులకు శిక్షణ కార్యక్రమం ఎంపీడీఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంచినీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజ్ వీర్, ఈఈ రమణారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్, ఎంపీఓ సతీష్, ఏఈఆర్‌డబ్ల్యూఎస్, గ్రామపంచాయతీ మల్టీ వర్కర్స్ పాల్గొన్నారు.

బతుకమ్మ ఆదివాసీ సంస్కృతి కాదు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బతుకమ్మ పండుగ ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయం కాదని, ఆదివాసీ మహిళలు, దివాడి (దీపావళి) జల్కా మాత్రమే ఆడాలని ఆదివాసీ సేన గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ విషయాన్ని ఆదివాసీ సమాజ పెద్దలు ప్రతి ఆదివాసీ గూడెల గ్రామ పటేల్ వ్యవస్థ అవగాహన కల్పించాలన్నారు. సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. లేదంటే ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు.

బాధిత కుటుంబానికి సరుకులు అందజేత



నవతెలంగాణ-ఉట్నూర్

గణేష్ నిమజ్జనం రోజు చెరువులో మునిగి మృతి చెందిన శ్రీను(25) కుటుంబానికి నెలకు సరిపడ సరుకులను దుర్వ మహేష్ అందించారు. గురువారం మండలంలోని శాంతినగర్‌లో బాదిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం శ్రీను చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన వెంట శివ యూత్ కమిటీ అధ్యక్షుడు నరేష్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు భుజంగ రావు, గ్రామస్తులున్నారు.

శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి



నవతెలంగాణ-లోకేశ్వరం

దసరా ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ అశోక్ కోరారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా నిర్వహకులు డీజేలు పెట్టడం వలన శబ్ద కాలుష్యం, ఆరోగ్య సమస్యలు, ప్రజలకు చాలా రకాలుగా ఇబ్బందులు కలిగాయన్నారు. దుర్గా నవరాత్రులకు సంబంధించి నిమజ్జనం, బతుకమ్మ పండుగ రోజు డీజేలకు అనుమతి అనేది లేదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరు శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కోరారు.

మంత్రికి కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర దేవాదాయ అటవీశాఖ మంత్రి కొండా సురేఖను కించపరిచేలా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేస్తున్నారని, దీనికి మూల కారణమైన మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ డిమాండ్ చేశారు. గురువారం కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ నాయకులతో కలిసి నిరసన ప్రదర్శన నిర్వహించారు. కేటీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయన దిష్టి బొమ్మను దహనం చేశారు. పెళ్లయింది కల్యాణ లక్ష్మి ఎప్పుడంటూ ఒక ఆడపడుచు మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించిన కేటీఆర్ వెంటనే మంత్రికి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సోనియా, షబానా, జుబేదా, ఖమర్ బేగం, అఫ్రోజా. కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్, పట్టణ అధ్యక్షుడు గుడిపల్లి నగేష్, జైనథ్ మార్కెట్ కమిటి చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, కౌన్సిలర్ కలాల శ్రీనివాస్, నాయకులు జఫర్ అహ్మద్, లోక ప్రవీణ్ రెడ్డి ఉన్నారు.

కుంటాలలో అటవీ అధికారుల శ్రమదానం



నవతెలంగాణ-నేరడిగొండ

మండలం కుంటల జలపాతం వద్ద గురువారం వన్యప్రాణి సప్త కార్యక్రమంలో భాగంగా ఫారెస్ట్ అధికారులు ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ బాటిల్స్ పరిశుభ్రపరిచారు. ఈ సందర్భంగా సిరిచల్మా రేంజి అధికారి అరుణ్ మాట్లాడుతూ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కుంటాల సెక్షన్ అధికారి వసంత్ కుమార్, కుంటాల బీట్ ఆఫీసర్ సచిన్, సందీప్, పోచ్చం, ఈడీసీ చైర్మన్ నర్సయ్య, వైస్ చైర్మన్ రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల భర్తీతో

విద్యార్థులకు నాణ్యమైన బోధన

- కలెక్టర్ రాజర్షి షా
- సర్టిఫికేషన్ ప్రక్రియ పరిశీలన
- ఎనిమిది కమిటీల ద్వారా కౌంటర్లు ఏర్పాటు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో ఉపాధ్యాయుల భర్తీతో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందనుందని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం పట్టణంలోని డైట్ కళాశాలలో డీఎస్సీ అర్హత సాధించిన అభ్యర్థుల సర్టిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాట్లు, అభ్యర్థుల పరిశీలన ఏ విధంగా జరుగుతుందోనని అడిగి తెలుసుకున్నారు. ఎనిమిది కమిటీల ద్వారా ఎస్ఏ, ఎస్జీటీలకు వేరువేరుగా కౌంటర్లను ఏర్పాటు చేశారు. వేరిఫికేషన్ కోసం భారీగా అభ్యర్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్టిఫికేట్ వేరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈనెల 5వ తేది వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు ఇబ్బందులు పడ్డారన్నారు. డీఎస్సీలో దాదాపు 299 మంది అభ్యర్థులు రానున్నారని తెలిపారు. వీరి భర్తీతో ప్రభుత్వ పాఠశాలల్లో ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు. అదే విధంగా ఉర్దూ మీడియంలో రిజర్వేషన్‌లు రాలేదని, జనరల్ కేటగిరిలో ఫెయిల్ అయినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై చర్చించడం జరిగగిందని సెకండ్ డీఎస్సీలో అవకాశం కల్పించడమా లేదా స్పెషల్ డీఎస్సీ వేయాల అనే దానిపై ప్రభుత్వం నిర్ణయిస్తుందన్నారు.

కలెక్టర్‌ను కలిసిన పీఆర్టీయూ నూతన కమిటీ

ఇటీవల నూతనంగా ఎన్నికైన పీఆర్టీయూ అధ్యక్షుడు కొమ్ము కృష్ణ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు కలెక్టర్ రాజర్షి షా, డీఈఓ ప్రణీతను డైట్ కళాశాలలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి నరసింహ స్వామి, సంఘం సభ్యులున్నారు.

వయోవృద్దులు చట్టాలను తెలుసుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వయోవృద్దులకు రాజ్యాంగం కొన్ని హక్కులు, చట్టాలను కల్పించిందని వాటి గురించి తెలుసుకోవాలని డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య తెలిపారు. గురువారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ భవనంలో న్యాయ సేవ అధికార సంస్థ ఆద్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై పలు చట్టాలు, డీఎల్ఎస్ఏ ద్వారా అందించే ఉచిత సేవల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య మాట్లాడుతూ వయోవృద్దుల కోసం అనేక చట్టాలున్నాయన్నారు. కానీ వాటి గురించి వారికి తెలియడం లేదన్నారు. 2007లో సీనియర్ సిటిజెన్ పేరేంట్స్ మెంటనెన్స్ యాక్టు వచ్చిందన్నారు. తమను తాము పోషించుకోలేని స్థితిలో పిల్లల నుంచి ఒక్కొక్కరికి రూ.పది వేల చొప్పున ఇప్పించడం జరుగుతుందన్నారు. పిల్లలు పోషించే స్థాయిలో ఉండి నిర్లక్ష్యంగా వదిస్తే వారిపై కూడా చర్యలుంటాయన్నారు. చట్టాలతో పాటు న్యాయం సాయం కోసం డీఎల్ఎస్ఏలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దేవిదాస్ దేశ్పాండే, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రాల నగేష్ ఉన్నారు.

ప్రభుత్వ పథకాలు నేరుగా అందేందుకు కృషి

- ఎమ్మెల్యే పాయల శంకర్
- కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందేల తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ నియోజకవర్గ పరిధిలోని 182 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. దీనికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందిస్తు వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను పొందడానికి దళారులను నమ్మవద్దని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడ పిల్ల పెండ్లి చేయలంటే తల్లిదండ్రులు పడే బాధలు తనకు తెలుసని, తాను కూడా ఆడ బిడ్డకు తండ్రియేనని తెలిపారు. ప్రభుత్వం చెక్కుల బదులు నేరుగా వారి ఖాతాల్లోనే డబ్బులు వేసేలా ప్రణాళికలు చేయాలని కోరారు. ప్రభుత్వాలు ఎవైన పేదల సంక్షేమమం కోసమే పని చేస్తాయన్నారు. ప్రభుత్వ పథకాలు పొందడం ప్రజల హక్కని వాటి కోసం మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దన్నారు. పెండ్లి అయిన వారం పది రోజుల్లో చెక్కులు ఇప్పించేలా చూడాలని ఇటీవల అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలను నేరుగా లబ్ధిదారులకు సకాలంలో అందేల తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, బండారి సతీష్, లాలామున్న, ఆకుల ప్రవీణ్, నాయకులు ఉన్నారు.

నేరడిగొండ : మండలంలోని పలు గ్రామాలకు చెందిన 23 మంది లబ్ధిదారులకు గురువారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిఆరులకు చెక్కులను అందించి మాట్లాడుతూ లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ తులం బంగారం కూడా అందజేసి పేద వారికి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సజన్, మాజీ సర్పంచ్ పెంట వెంకటరమణ, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నానాక్ సింగ్ పాల్గొన్నారు.

కుమురం సూరు వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి

నవతెలంగాణ-ఉట్నూర్

కుమురం భీం అనుచరుడు కుమురం సూరు వర్ధంతినీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కుమురం సూరు యువసేన జిల్లా గౌరవ అధ్యక్షులు టేకం వినాయక్, జిల్లా అధ్యక్షులు కుమురం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి టేకం భీంరావు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రెస్ భవనంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఏటా జోడెఘాట్‌లో గోండు వీరుడు కుమురం భీం వర్ధంతి నిర్వహిస్తున్నట్లుగానే కోలాం వీరరత్న కుమురం సూరు వర్ధంతిని కూడా ఘనంగా నిర్వహించడానికి ఐటీడీఏ ద్వారా నిధులు సమకూర్చడంతో పాటు అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆదివారం ఉట్నూరు మండల కేంద్రంలోని కోలాం సేవా సంఘం భవనంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహిస్తున్నామని, మండలాల సభ్యులు, గ్రామ యూత్ కమిటీ నాయకులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో విజయ్ కుమార్, ఆత్రం మానిక్ రావు, టేకం తుకారాం ఉన్నారు.



ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని కేఆర్‌కే కాలనీలోని వృద్ధాశ్రమంలో ఆల్ కరీం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు డాక్టర్ అదిల్ పండ్లను గురువారం పంపిణీ చేశారు. వృద్ధాశ్రమంలోని వృద్దుల యోగక్షేమలను తెలుసుకుంటూ వారికి అండగా ఉంటామని తెలుపుతూ పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అదిల్ మాట్లాడుతూ పిల్లలను పెద్ద చేసిన తల్లిదండ్రులను నేడు వృద్ధాశ్రమంలో వదిలి వెళ్లడం బాధాకరమన్నారు. పిల్లలు కూడా వారి బాధ్యతగా వృద్ధాశ్రమంలో ఉన్న తమ తల్లిదండ్రుల యోగక్షేమలను తెలుసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఇక్కడి వృద్దులకు ఎలాంటి అవసరమొచ్చిన తన వంతుగా సహకారం అందిస్తానని చెప్పారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు మున్ముందు మరింత విస్తృతం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులున్నారు.

దసరా వేడుకలకు మున్సిపల్ చైర్మన్ భూమిపూజ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దసరా ఉత్సవాలను సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 12 ఏండ్లుగా నిర్వహిస్తున్నారని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. రాంలీలా మైదానంలో దసరా ఏర్పాట్లకు సంబంధించి భూమిపూజను సమితి సభ్యులతో కలిసి గురువారం చేశారు. అనంతరం ఈనెల 12న నిర్వహించే రావణ దహనంలో ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ ఈనెల 12న దసరా వేడుకలను సమితి ఆధ్వర్యంలో రాంలీలా మైదానంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సంస్కృతిక కార్యక్రమాలతో ఈనెల 12 సాయంత్రం ఐదు గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభమైన ఏడు గంటలకు రావణ దహనం ఉంటుందన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ ప్రకాష్, సనాతన హిందు ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, సమితి గౌరవ అధ్యక్షులు బండారి వామన్, ప్రధాన కార్యదర్శి మహాదేవ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు రేనికుంట రవీందర్, కోశాధికారి పడకంటి సూర్యకాంత్, సభ్యులు నర్సింలు, సంతోష్, లచ్చు, శ్రీను, మహిపాల్, స్వామి, అజయ్ పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ-కుభీర్

మండలంలోని పార్డి(బి) గ్రామానికి చెందిన రైతు బాన్సువాడే గోవర్ధన్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి ప్రభుత్వం అందించిన రైతు భీమా చెక్కును గురువారం అందించారు. రైతు బీమా రూ.5లక్షల చెక్కును బాదిత కుటుంబ సభ్యులకు ఇచ్చారు. రైతు బీమాతో మరణించిన రైతు కుటుంబానికి రూ.ఐదు లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మండలాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసేందుకు ముదోల్ ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ కానోబా, నాయకులు సంతోష్, గోవర్ధన్, పోతన్న, మడి ప్రవీణ్, లింగిశెట్టి రాజు గ్రామస్తులున్నారు.

పిల్లల బరువుపై జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఉట్నూర్

అంగన్‌వాడీలో వచ్చే ప్రతి ఒక పిల్లల బరువుపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీడీపీఓ ఉమాదేవి అన్నారు. గురువారం ఐటీడీఏ గ్రీవెన్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి ఒక పిల్లల పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, ప్రతి ఒక అంగన్‌వాడీ టీచర్ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్, ఆయాలు అందరూ కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సమావేశంలో సెక్టార్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

రామాలయ అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-బోథ్

రామాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ గోడం నగేష్ అన్నారు. గురువారం దేవి నవరాత్రులను పురస్కరించుకొని మండలంలోని సొనాల గ్రామంలో బ్రహ్మోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ ముఖ్యఅతిథిగా హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వాములకు శోభాయాత్రకు వీలుగా శ్రీరామ రథమును తయారు చేశారు. శ్రీరామ రతాథనికి శ్రీకారం చుట్టారు. అనంతరం వారు భక్తులను ఉద్యేశించి మాట్లాడారు. సొనాల రామాలయం ఆధ్యాత్మిక కార్యక్రమాలకు పెట్టింది పేరుగా నిలుస్తుందన్నారు. అలాగే తొమ్మిది రోజుల పాటు గ్రామస్తులంతా కలిసికట్టుగా ఉండి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మెన్ జీవీ రమణ, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చెట్లపెల్లి సదానందం, బీజేపీ జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానంద్, రాష్ట్ర నాయకులు ముస్తాపూర్ అశోక్, జిల్లా నాయకులు ఆధినాథ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే ప్రారంభం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



కుటుంబానికి ఒకే గుర్తింపు కార్డు ఇచ్చే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని దస్నాపూర్‌లో ఎంపీడీఓ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ ఇంటి సభ్యుల పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చూపిన నిర్ణిత గడువు లోపల పూర్తి చేయనున్నట్టు వెల్లడించారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలోని ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఆసిఫాబాద్ పట్టణంలోని పదవ వార్డుతో పాటు కెరమెరి మండలం ధనోర గ్రామపంచాయతీ, సిర్పూర్ నియోజకవర్గంలో కాగజ్‌నగర్ పట్టణంలోని 14వ వార్డు, శ్రీతీర్పూర్-టి మండలంలోని వెంకటారావుపేటలను ఎంపిక చేసిన విషయం తెలిసిందే.

గెలుపోటములు సహజం

నవతెలంగాణ-రెబ్బెన



క్రీడాల్లో గెలుపోటములు సహజమని నిత్యం మెళకువలు, నైపుణ్యాన్ని పెంచుకుంటూ ముందుకు సాగాలని ఎస్ఓ టూ జీఎం కే.రాజమల్లు అన్నారు. గురువారం డబ్ల్యూపీఎస్, జీపీఏ 91వ వార్షిక క్రీడా పోటీలలో భాగంగా గోలేటిలోని సింగరేణి స్కూల్ మైదానంలో నియర్ బై కబడ్డీ క్రీడా పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ క్రీడాకారులు ప్రతి రోజు కొంత సమయాన్ని వ్యాయామం, క్రీడలకు కేటాయించాలన్నారు. నియర్ బై పోటీలో బెల్లంపల్లి జట్టుపై మందమర్రి గెలుపొందింది. కార్యక్రమంలో డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహేర, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారి డి.ప్రశాంత్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కిరణ్, జనరల్ క్యాప్టెన్ చంద్రకుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన జీఎం



నవతెలంగాణ-రెబ్బెన

జాతీయ సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఉత్తమ క్రీడాకారునిగా అవార్డు అందుకున్న గోలేటి సింగరేణి స్కూల్ విద్యార్థి దామెర ప్రేందీప్‌ను బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్ అభినందించారు. గోలేటి సింగరేణి స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న దామెర ప్రేమ్ దీప్ ఇటీవలే హర్యానాలో జరిగిన 43వ సబ్ జూనియర్ బాల్ బ్యాడ్ మింటన్ పోటీలలో తెలంగాణ జట్టుకు క్యాప్టెన్‌గా వ్యవహరించాడు. పోటీల్లో రాష్ట్ర జట్టు మూడవ స్థానంలో నిలిచింది. టోర్నమెంట్‌లో ప్రేమ్ దీప్ చూపిన ప్రతిభకు బెస్ట్ ప్లేయర్ అవార్డు అందించారు. కాగా జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో అతన్ని సత్కరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ గోలేటి సింగరేణి స్కూల్ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నారని అన్నారు. సీనియర్ విభాగంలోనూ రాణించి గ్రామం, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. సింగరేణి సంస్థ గోలేటిలో విద్యార్థులు, యువకులు గ్రామస్తులు సాధన చేసేందుకు మైదానం, జిమ్ సౌకర్యాలను కల్పించిందని తెలిపారు. విద్యార్థులు రోజులో కొంత సమయాన్ని చదువుతో పాటు క్రీడలకు కేటాయిస్తే జ్ఞానంతో పాటూ శారీరక ధారుడ్యం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రాజమల్లు, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారి డి ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రారంభమైన దుర్గా నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా వ్యాప్తంగా గురువారం దుర్గ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మండపాలు నిర్వాహకులు వారివారి మండపాలలో దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కేంద్రంలోని బాపునగర్‌లోని శారద గణేష్ మండలి వద్ద చేసిన డెకరేషన్ అందరిని ఆకట్టుకుంటుంది. వాసవి ఆలయం, గాంధీ చౌక్ వద్ద, రామాలయం వద్ద మొత్తం జిల్లా కేంద్రంలో 20కి పైగా విగ్రహాలు ప్రతిష్ఠించారు. మొత్తం తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకోనున్న అమ్మవారు దసరా తెల్లవారి నిమజ్జనం చేయనున్నారు. ఇప్పటికే బుధవారం బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం కాక గురువారం దుర్గ నవరాత్రి ఉత్సవాలతో పండుగ వాతావరణంలో మరింత శోభ పెరిగింది.

జాతీయ పోటీలకు జిల్లా విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈనెల 3 నుండి 7 వరకు హైదరాబాద్‌లో జరిగే సబ్ జూనియర్ బాలుర జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఇందులో ఆసిఫాబాద్ జిల్లాకు చెందినవారు ముగ్గురు ఉండడం విశేషం. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గోనే శ్యాంసుందర్‌రావు, ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్ మాట్లాడుతూ గత నెల 15 నుండి 17వ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలలో ఉమ్మడి జిల్లా జట్టు మొదటి స్థానాన్ని సాధించిందని దీనిలో ఆసిఫాబాద్ జిల్లా కౌటాలకు చెందిన యోగి కార్తీక్ ఉండగా ఆసిఫాబాద్ విద్యార్థి సాయివర్ధన్ ఉన్నట్లు తెలిపారు. ఈనెల మూడు నుండి 7వ తేది వరకు హైదరాబాద్‌లోని ఢిల్లీ పబ్లిక్ పాఠశాలలో నిర్వహించే 38వ జాతీయస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలలో తెలంగాణ నుంచి పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నుండి ఎంపికైన విద్యార్థులను ఆసిఫాబాద్ జిల్లా గిరిజన పాఠశాలల క్రీడల అధికారి మీనారెడ్డి, ఎస్జీఎఫ్ సెక్రెటరీలు ఫనిరాజా, సాంబశివరావు, కోచ్‌లు అరవింద్, కళ్యాణ్, రాకేష్, సాయిలు, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

కళాశాలలో బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-కౌటాల

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపాళ్ల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. బాలికలు ఆట పాటలతో అలరించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చి వాటిని ఒక చేర్చి పూజలు చేసి ఆడిపాడారు. కార్యక్రమంలో కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

అనుమతిలేని లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వర్ రావుతో కలిసి సర్వే బృందాల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ క్రింద వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెరువు శిఖం, వాగులు, ప్రభుత్వ భూములు, రైల్వే లైన్ సమీపంలో ఉన్న ప్లాట్ల రికార్డులు పరిశీలించాలని, కోర్టు కేసు ఉన్న ప్లాట్ల వివరాలను దరఖాస్తుల వివరాలను పరిశీలించి సంబంధిత అంశాలను స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. సర్వే బృందాలు దరఖాస్తుదారుడికి సమాచారం అందించి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, దరఖాస్తుదారుడి వద్ద ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్, పంచాయితీ కార్యదర్శులు, గిర్దావార్లు, నీటిపారుదల శాఖ, మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ డిమాండ్ చేశారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలల ఏఎన్ఎంలతో కలిసి కలెక్టర్‌తో పాటు డీటీడీఓ రమాదేవికు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో అనునిత్యం అందుబాటులో ఉంటూ పేద విద్యార్థులకు సేవ చేస్తున్న ఏఎన్ఎంల పరిస్థితి అధ్వానంగా తయారైందన్నారు. వెంటనే వారికి పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నెలలో 30 రోజులు పని చేస్తున్నారని ఒక్కరోజు రాకున్న వేతనంలో కోత విధిస్తున్నారని ఇది సరైన విధానం కాదన్నారు. ప్రావిడెంట్ ఫండ్ కట్ చేస్తున్నామని చెబుతున్నప్పటికీ దానికి సంబంధించిన సమాచారం ఇవ్వడం లేదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వెలిశాల క్రిష్ణమాచారి, ఏఎన్ఎంలు మహేశ్వరి క్రిష్ణవేణి, సునీతా, రమాదేవి, హీర బాయి పూల బాయి, సుజాత, శ్రీదేవి, ప్రమీల పాల్గొన్నారు.

పారదర్శకంగా ధ్రువపత్రాలు పరిశీలించాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఉపాధ్యాయ నియామకాలలో భాగంగా చేపడుతున్న ధ్రువపత్రాల పరిశీలన పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 341 ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో భాగంగా ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఒక్కో పోస్టుకి ముగ్గురు చొప్పున ధ్రువపత్రాలను పరిశీలించడం జరుగుతుందని, ఇందు కోసం 766 మంది అభ్యర్థులను పిలవడం జరిగిందని, ఇప్పటి వరకు 157 మంది అభ్యర్థులు వచ్చారన్నారు. ఈ నెల 5న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ ముగుస్తుందని, అభ్యర్థులు సకాలంలో వచ్చి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎంఈఓ ఉదయ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న డీఎస్సీ ధ్రువపత్రాల పరిశీలన

డీఎస్సీ నియమాకాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాల పరిశీలన గురువారం జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో రెండో రోజు కొనసాగింది. మొదటిరోజు బుధవారం పరిశీలన కేంద్రాన్ని వరంగల్ ఆర్జేడీ కే.సత్యనారాయణ రెడ్డి, డీఈఓ యాదయ్యతో కలిసి సందర్శించి పలు సూచనలు సలహాలు చేయగా, రెండో రోజు జిల్లా పరీక్షల సహాయ సంచాలకుడు ఉదయ బాబు ధ్రువ పత్రాల పరిశీలన జరుగుతున్న తీరును సమీక్షించారు. పరిశీలనకు సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. అభ్యర్థుల ధ్రువపత్రాల పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. నిబంధనలు మేరకు పరిశీలన పక్కాగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 5 వరకు 1:3 నిష్పత్తిలో మెసేజులు వచ్చిన అభ్యర్థుల పరిశీలన జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో పరిశీలన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వివిధ పద్ధతులలో జరుగుతున్న ఆర్థిక మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఏజీఎం రాధిక భరత్ అన్నారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణులతో కలిసి ఆర్థిక అక్షరాస్యత అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ పద్ధతులను జరిగే ఆర్థిక మోసాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండి, మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచితుల నుండి వచ్చే ఫోన్ కాల్స్‌లకు ఎట్టి పరిస్థితులలో స్పందించకూడదని, మన బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు, పిన్ నెంబర్ వివరాలు ఇతరులకు తెలుపకూడదని, వాటి వివరాలు ఎక్కడ రాసి ఉంచకూడదన్నారు. సాంకేతికత అభివృద్ధి చేందడంతో సాంకేతికతను వినియోగించుకుని మోసాలు కూడా వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు నగదు ఆన్‌లైన్‌లో బదిలీ చేసే సమయంలో లబ్ధిదారుల వివరాలు సరిచూసుకొని పంపించాలని, పాస్ వర్డ్, ఓటీపీ వివరాలు ఇతరులకు చెప్పకూడదని తెలిపారు. ఆర్థిక మోసానికి గురైతే వెంటనే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తెలియపరచాలని, సమీప బ్యాంకుకు వెళ్లి వెంటనే ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. గ్రామాలలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, వివిధ రకాల ఆర్థిక మోసాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. అనంతరం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్థిక మోసాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, జిల్లా అధికారులు, కలెక్టరేట్‌లోని వివిధ శాఖల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అవార్డ్ అందుకున్న అధికారికి సన్మానం

నవతెలంగాణ-రెబ్బెన



జాతీయ స్థాయిలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ అందించే కోల్ ఇండియా ఉత్పాదకత అవార్డ్ అందుకున్న బెల్లంపల్లి ఏరియా డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహరాను జీఎం శ్రీనివాస్ సన్మానించారు. గురువారం జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సత్కరించినంతరం మాట్లాడుతూ ఇటీవలే జంషెడ్‌పూర్‌లో 66వ జాతీయ కన్వెన్షన్ నిర్వహించారన్నారు. దేశ వ్యాప్తంగా 140కి పైగా సంస్థలు పాల్గొన్న సెమినార్‌లో సింగరేణి సంస్థలోని బెల్లంపల్లి ఏరియా అధికారికి అవార్డు రావడం గర్వకారణమన్నారు. అవార్డు అందుకున్న ఉజ్వల్ కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కె.రాజమల్లు, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారి డి ప్రశాంత్ పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ వర్కర్స్ పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకుడు బ్రహ్మానందం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో బీసీ హాస్టల్స్‌లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 12 నెలల వేతనాలు చెల్లించాలని ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకుడు బ్రహ్మానందం డిమాండ్ చేశారు. గురువారం ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సజీవన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ వర్కర్స్‌లకు 12 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదన్నారు. దీంతో నిత్యావసర సరుకులు కూడా కొనలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్టీయు జిల్లా నాయకుడు బండారి తిరుపతి, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, బీసీ హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమురయ్య, అన్సర్, లక్ష్మి, శారద, పార్వతి, శకుంతల, లలిత, పోషక్క, సరోజ, అమిత్ పాల్గొన్నారు.

ఆదివాసీ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ఆదివాసీ విభాగంలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించినంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రద్దు చేసిన బాలికల ఆశ్రమ పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. గిరిజన క్రీడా పాఠశాలకు పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలన్నారు. మూడు నుండి 5వ తరగతి పిల్లలను ఆశ్రమాల్లో కాకుండా ప్రాథమిక పాఠశాలల్లో కొనసాగించాలన్నారు. ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయ అభ్యర్థుల కోసం ప్రత్యేక డీఎస్సీ నియమించాలని కోరారు. మారుమూల ప్రాంతాల్లో ఉపాధ్యాయులను నియమించి పాఠశాలలు మూతపడకుండా చూడాలన్నారు. జిల్లా కేంద్రంలోని బాలుర ఆశ్రమ పాఠశాలలో ఆదర్శ రెసిడెన్షియల్ పాఠశాలగా మార్చాలని డిమాండ్ చేశారు. విద్య రంగంలో ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వెడ్మ భగవంతురావు, సారా రమేష్ గౌడ్, సుభాష్, తోడ్సం భాస్కర్, కోట్నాక రామ్ షాప్, ప్రకాష్, పెందూర్ మారుతి, పవన్ కుమార్, మురళి, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

రేపటి రాణి దుర్గావతి జయంతిని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-బెజ్జూర్

రాణి దుర్గావతి జయంతిని ఈనెల 5వ తేదిన నిర్వహించడం జరుగుగుతుందని ఆదివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల సార్‌మేడి, రాయిమేడి కొడప శంకర్, రమేష్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఆదివాసీ భవనంలో ఆదివాసీ తెగల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5న రాణి దుర్గావతి జయంతి కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరారు. గోండ్వానా గణతంత్ర రాజ్యం కోసం ఆదివాసుల సంస్కృతి, సాంప్రదాయం కోసం అవిశ్రాంత పోరాటం చేసిన వీరనారి రాణి దుర్గవతి అని అన్నారు. ఆదివాసీ మహిళ రాణి దుర్గావతి చరిత్ర మరిచిన ఆదివాసీ జాతి మరువద్దన్నారు. వీరనారి జయంతి కార్యక్రమాన్ని ప్రతి మండల కేంద్రం, గ్రామం, ప్రతి ఆదివాసి గూడెంలో ఘనంగా నిర్వహించాలన్నారు. గోండు వీరుల చరిత్రతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత విద్యావంతులపై ఉందన్నారు. మహిళా సంఘం జిల్లా సమైక్య అధ్యక్షురాలు పోర్తేటి శ్రీదేవి మాట్లాడుతూ రాణి దుర్గావతి మహిళలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆదివాసీ ఆడబిడ్డ ఆంగ్లేయులపై వీరోచితంగా పోరాడి సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూ ఆదర్శంగా నిలిచిన ఆమెను ఆదర్శంగా తీసుకొవాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ఏనుక అమృత, నైతం లక్ష్మి, మడావి నిర్మల, నైతం గంగుబాయి, ఆదివాసీ మండల అధ్యక్షులు తిరుపతి, రాయి సెంటర్ సలహాదారు ఏణుక శంకర్, కొలవార్ జిల్లా ముఖ్య సలహా దారులు పోల్క వెంకటేష్, మండల ఉపామేడి కొలవార్ గ్రామ అధ్యక్షులు ఆత్రం బక్కయ్య, యువజన విభాగం మన్నేవర్ అధ్యక్షులు ఎడ్ల మహేష్, గ్రామ అధ్యక్షులు మేడి సతీష్, సలహాదారు తొర్రెం వినోద్, నాయకులు ఆత్రం అరుణ్, తొర్రెం ప్రశాంత్, మండిగ చంటి పాల్గొన్నారు.

నవతెలంగాణ
మంచిర్యాల
శుక్రవారం | అక్టోబర్ 04, 2024 | www.navatelangana.com

గౌడ సంఘం నాయకులకు సన్మానం

నవతెలంగాణ-జన్నారం



గ్రామ గౌడ సంఘం కమిటీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన పోతుగంటి రాజేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తనుగుల రాజన్న గౌడ్‌లను మాజీ ఉపసర్పంచ్ జంగం రవి ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు గౌడ కులస్తులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుంటామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు గౌడ కులస్తులకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు జిలుకర పోశం, తనుగుల చిన్న గౌడ్, రాసమల్ల మునిందర్ గౌడ్, గోలి నాగేశ్వర్ పాల్గొన్నారు.

1.5 కేజీల గంజాయి పట్టివేత

నవతెలంగాణ-నస్పూర్



నస్పూర్‌లోని తీగల్పహాడ్ ఏరియాలో 1.5 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు సీసీసీ నస్పూర్ ఎస్సై సుగుణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నుండి గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముతున్నారన్నారు. గంజాయిని ఏడుగురు వ్యక్తులు పంచుకుంటుండగా పట్టుకున్నట్టు తెలిపారు. గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు. పట్టుకున్న వారిలో గోదారి రాజు, జాడి వంశీ, సాయి కుమార్‌లు దొరికారని మిగతావారు పారిపోయారన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి ముగ్గురిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ తెలిపారు.

ధ్రువపత్రాల పరిశీలన పకడ్బందీగా జరగాలి

- కలెక్టర్ కుమార్ దీపక్



నవతెలంగాణ-నస్పూర్

డీఎస్సీ-2024 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కార్మెల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్యతో కలిసి హాజరై పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు డీఎస్సీ మెరిట్ లిస్టులో ఉన్న 715 మంది అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. పరిశీలన కేంద్రాలలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మౌళిక సదుపాయాలు కల్పించామన్నారు. పరిశీలించే సమయంలో ప్రభుత్వ నిబంధనలను పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలో అక్టోబర్ 7 నుండి 28 వరకు నిర్వహించనున్న సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దివ్యాంగ ధ్రువీకరణ పత్రం పొందేందుకు మీ-సేవలో స్లాట్ బుక్ చేసుకొని నిర్ణీత తేదీలలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో హాజరు కావాలని, నూతన సదరం సర్టిఫికెట్‌తో పాటు సర్టిఫికెట్ కాలపరిమితి ముగిసిన వారు రెన్యువల్‌కు సకాలంలో హాజరు కావాలని తెలిపారు. ఈ నెల 7, 18, 23, 28 తేదీలలో శారీరక వికలాంగులు-ఆర్థో (70), 16న మూగ, చెవుడు (50), 22న మానసిక వికలాంగులు (50), 25న కంటిచూపు (40) పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నూతన సదరం శిబిరానికి స్లాట్ బుక్ చేసుకొని వెయిటింగ్ జాబితాలో ఉన్న వారిలో ముందుగా స్లాట్ బుక్ చేసుకున్న వారి మొబైల్ నంబరుకు సందేశం అందుతుందని, సందేశం వచ్చిన వారు మాత్రమే ఆయా తేదీలలో సకాలంలో సంబంధిత పత్రాలతో హాజరు కావాలని, సర్టిఫికెట్ కాలపరిమితి ముగిసిన వారు రెన్యువల్‌కు పరిమిత స్లాట్స్ మీ-సేవలో బుక్ చేసుకోవడం కోసం అవకాశం కల్పించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అనుమతి లేకుండా మట్టి తరలిస్తే చర్యలు



నవతెలంగాణ-జైపూర్

ప్రభుత్వ భూముల నుండి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భీమారం ఎస్సై రాములు హెచ్చరించారు. తహసీల్దార్ ద్వార అందిన ధరఖాస్తు మేరకు ప్రభుత్వ భూమి నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న అభియోగంపై మెండె పున్నం, శ్రీనివాస్‌లపై గురువారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా భీమారం శివారు ప్రభుత్వ భూమిలో తవ్వకాలు జరుపుతూ సమీపంలో గల మినీ స్టేడియం ఏరియాకు ప్రమాదకరంగా మారిందని ఆరోపిస్తూ ధరఖాస్తు అందినట్లు తెలిపారు. ధరఖాస్తులో అభియోగం మోపబడిన జేసీబీ యజమాని మెండె పున్నం, ట్రాక్టర్ యజమాని శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇప్పటి నుండి ప్రభుత్వ భూమిలో అనుమతి లేకుండా తవ్వకాలు జరుపుతూ మట్టిని అక్రమంగా తరలించిన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని చర్లపల్లిని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శశికళకు వినతిపత్రం అందించారు. ప్రస్తుతం తమ గ్రామం దేవునిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉందని తెలిపారు. ఆ గ్రామపంచాయతీ నుండి విడదీసి తమ గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. వివిధ అవసరాల కోసం దేవునిగూడ గ్రామపంచాయతీకి వెళ్లాలంటే దూర భారం ఎక్కువగా అవుతుందన్నారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే అధికారుల స్పందించి వెంటనే చర్లపల్లిని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



రెండున్నరేండ్లలో ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేస్తాం

- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



నవతెలంగాణ-మంచిర్యాల

రాబోయే రెండున్నర సంవత్సరాలలో జిల్లా కేంద్రంలో నిర్మించే 650 పడకల సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు అన్నారు. గురువారం ఐబీ ఆవరణలో నిర్మించే మాత శిశుహాస్పిటల్ పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు నిర్మాణం చేపట్టిన మార్కెట్ యార్డ్ భవనాన్ని నేలమట్టం చేశారు. అదే ప్రదేశంలో 650 పడకలతో సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. హాస్పిటల్ నిర్మాణానికి ప్రభుత్వం నుండి ఆమోదం వచ్చిందని, దీంతో జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేరుతుందన్నారు. 300 పడకల జనరల్ హాస్పిటల్ 350 పడకలతో మాత శిశు హాస్పిటల్ ఒక్కేచోట నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా ప్రజలతో పాటు చుట్టూ పక్కల ప్రాంతాల వారికి కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేలా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. బీఆర్ఎస్ నాయకుల అనాలోచిత ఆలోచనలతో మాతా శిశు ఆస్పత్రిని గోదావరి ఒడ్డున నిర్మించి మార్కెట్ యార్డ్‌ను నడిబొడ్డులో నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. రూ.మూడు వందల కోట్లలతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రితో మంచిర్యాల జిల్లాతో పాటు కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ఏడు అంతస్తుల్లో ఆధునీక సదుపాయాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం రూ.50 కోట్ల తొలి విడతగా కేటాయించినట్లు వివరించారు. మిగతా నిధులు దశల వారిగా విడుదలవుతాయని నిర్దేశిత గడువులోపు నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ చిత్ర పాటలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. రాళ్లవాగు నుంచి లోతట్టు ప్రాంతాలకు వరద బెడద లేకుండా కరకట్ట నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, సూరిమిల్ల వేణు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్టీపీపీని వరిస్తున్న అవార్డుల పరంపర

- లీడర్ ఆఫ్ దీ ఇయర్ అవార్డు అందుకున్న డైరెక్టర్ సత్యనారాయణరావు



నవతెలంగాణ-జైపూర్

బొగ్గు ఉత్పత్తితో పాటు థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తితో అద్భుతమైన ప్రతిభ కబర్చుతున్న జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌కు అవార్డుల పరంపర కొనసాగుతోంది. ఈ ఏడాది 2వ సీఈఈ జాతీయ పవర్ జనరేషన్ లీడర్‌షిప్ అవార్డు-24 కార్యక్రమం ద్వార సింగరేణి పవర్ సెక్టార్ మరో రెండు అవార్డులను కైవసం చేసుకుంది. సింగరేణి సీఎండీ ఎస్.బలరామ్ సారథ్యంలో డైరెక్టర్ ఈఅండ్ఎం సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ దినదినాభివృద్ధితో జీరో ఎనర్జీ దిశగా అడుగులు వేస్తోంది. కాగా సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ఎం సత్యనారాయణ రావు లీడర్ ఆఫ్ దీ ఇయర్ ఆవార్డును ఇటీవల ఢిల్లీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేధిక మీదుగా అవార్డు అందుకున్నారు. 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ ప్లాంట్ ప్రాజెక్టు పర్యవేక్షిస్తూత 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ల ద్వార విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. పునరుత్పాదక శక్తిని 532 మెగావాట్ల నుండి 3 వేల మెగావాట్లు, థర్మల్ పవర్‌ను 1200 మెగావాట్ల నుండి 5,200 మెగావాట్లకు పెంచుతూ ఉత్పత్తి సామార్థ్య విస్తరణకు కృషి కొనసాగుతుంది. సీఎండీ బలరామ్‌తో పాటు డైరెక్టర్ సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఫ్లైయాష్ వినియోగం, నీటి, శక్తి సామర్థ్యం, పర్యావరణ శ్రేష్ఠతలో సాధిస్తున్న విజయాలకు విద్యుత్ రంగంలో సింగరేణి అనేక అవార్డులను అందుకుంటుంది. ఈ క్రమంలో జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ 500 మెగావాట్లు ఆ పైన థర్మల్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్‌లలో బెస్ట్ నేషనల్ పవర్ జనరేషన్ ఎక్సలెన్స్ యూనిట్ అవార్డును సొంతం చేసుకుంది. అదే విధంగా లీడర్ ఆఫ్ దీ ఇయర్ ప్రతిష్టాత్మక అవార్డును సొంతం చేసుకున్న డైరెక్టర్ సత్యనారాయణ రావు బృందాన్ని అభినందించిన సీఎండీ ఇలాంటి అవార్డులు మరన్ని అందుకోవాలని ఆకాంక్షిచారు. సోలార్ పవర్‌లో గణనీయమైన పురోగతి, ప్రాజెక్టు పని తీరు సుస్థిరత కార్యక్రమాలు, గ్రీన్ ఎనర్జీ నాయకత్వం కోసం ప్రశంషలు గెలుచుకున్నందుకు కంపెనీ గుర్తిపు పొందుతూవస్తోంది. అదేవిధంగా ఎఫ్‌వై 2022-23 సంవత్సరంలో భారతదేశంలో థర్మల్ పవర్ ప్లాంట్‌లలో పీఎల్ఎఫ్‌లో 1వ స్థానంలో నిలువడం ఇప్పటి వరకు సాధిస్తున్న విజయాల్లో ఒకటి కాగా 2025 చివరి నాటికి అదనపు సోలార్ పవర్ కెపాసిటీని ఏర్పాటు చేయడం ద్వార నెట్ జీరో ఎనర్జీ కంపెనీగా నిలుపాలన్న కృత నిశ్చయంతో అటు వైపు అడుగులు వేస్తోంది.

మహాప్రస్థానాన్ని తలపించేలా వైకుంఠ ధామం

- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు



నవతెలంగాణ-మంచిర్యాల

హైదరాబాద్‌లో ఉన్న మహా ప్రస్థానాన్ని తలపించేలా మంచిర్యాలలో నిర్మించే వైకుంఠ ధామం ఉంటుందని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. గురువారం పట్టణంలోని గోదావరి రోడ్‌లో గల భూదాన్ భూముల్లో రూ.4 కోట్లతో నిర్మించే వైకుంఠధామం నిర్మాణానికి భూమీ పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఒకొక్క హామీని అమలు చేస్తున్నామన్నారు. మంచిర్యాల ప్రజలకు వైకుంఠధామం సరిగా లేక చాల కష్టం అవుతుందని, గోదావరి నదిలో ఉన్నందున అటువైపు ఎవరు వెళ్లడం లేదన్నారు. ప్రజల ఇబ్బందులను గమనించి గోదావరి ఒడ్డున నిర్మిస్తున్న వైకుంఠధామం హైదరాబాద్‌లో ఉండే మహా ప్రస్థానాన్ని తలపించేలా అన్ని హంగులతో నిర్మిస్తామన్నారు. బట్టలు మార్చుకునేలా గదులు, మంచి నీటి సరఫరా, ఎలక్ట్రిక్ మిషన్‌లను కూడా ఉపయోగిస్తామన్నారు. నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించారు. ఇందులో మున్సిపల్ ఛైర్మెన్ రావుల ఉప్పలయ్య, వైస్ ఛైర్మెన్ సళ్ల మహేష్, పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సర్వే పూర్తి చేయాలి

- జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు



నవతెలంగాణ-జైపూర్

గ్రామ పంచాయతీ పరిధిలో అందిన ల్యాండ్ రెగ్యూలరైజేషన్ ధరఖాస్తుల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు ఆదేశించారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ఎల్ఆర్ఎస్ ధరఖాస్తుల సర్వే తీరును గురువారం డీఎల్‌పీఓ ధర్మరాణితో కలిసి పరిశీలించారు. జైపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఎల్ఆర్ఎస్ కోసం అందిన 1791 ధరఖాస్తులను సర్వే చేయడంతో పాటు వెనువెంటనే ఎల్ఆర్ఎస్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ కోసం ధరఖాస్తు చేసుకున్న వారు తమ వద్దన గల ఆధారాలకు సంబంధించిన ధృవపత్రాలను ఎల్ఆర్ఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేయించుకోవాలన్నారు. ధరఖాస్తుల సర్వే తీరును ప్రత్యక్షంగా పర్యవేక్షించిన ఆయన సర్వే పూర్తికి కృషి చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ తిరుపతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్, ఎల్ఆర్ఎస్ ధరఖాస్తుదారులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు



నవతెలంగాణ-మంచిర్యాల

పట్టణంలోని మార్కెట్ రోడ్‌లో వెలసిన అక్రమ నిర్మాణాలను గురువారం మున్సిపల్ అధికారులు తొలగించారు. సెట్ బ్యాక్ రోడ్డుపైకి వచ్చేలా నిర్మించిన బిల్డింగ్ ముందు భాగాలను తొలగించారు. అర్చన టెక్ చౌరస్తా నుండి గర్ల్స్ హై స్కూల్ వరకు ఉన్న నిర్మాణాలను జేసీబీ సాయంతో నెల మట్టం చేశారు. మున్సిపల్ అధికారుల కూల్చివేతలను అడ్డుకున్న కొందరు వ్యాపారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్రమంగా వెలసిన టెలలను తొలగించారు. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేస్తే తొలగిస్తామని, వాటి వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని అధికారులు తెలిపారు.

ఎల్ఓసీ అందజేసిన డీసీసీ అధ్యక్షురాలు



నవతెలంగాణ-లక్షెట్టిపేట

పేద కుటుంబానికి చెందిన వ్యక్తికి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు అందించారు. గురువారం లక్షెట్టిపేట మండలం వెంకటరావుపేట గ్రామానికి చెందిన ఆర్.లచ్చయ్యకి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసీని వారి కుటుంబ సభ్యులకు మంచిర్యాల డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు అందించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా ఉన్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కుటుంబానికి బాధితులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమెల రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ జిల్లా నాయకులు నలిమెల సత్తయ్య, బండి రాజలింగు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-జన్నారం

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని మండలంలోని తపాలాపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఎస్ రాజశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని సింగరాయపేట గ్రామపంచాయతీ పరిధిలోని నాయకపు గూడ గిరిజన గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాను తీసుకోవాలన్నారు. సాధ్యమైనంత వరకు ఆన్‌లైన్‌లో లావాదేవీలు జరపాలన్నారు. బ్యాంకులో ఇన్సూరెన్స్ తీసుకుంటే అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ఇన్సూరెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులు క్రాప్ లోన్లు తీసుకొని సకాలంలో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ బి.రాజశేఖర్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

నేరాల అదుపులో సీసీ కెమెరాలు కీలకం



నవతెలంగాణ-జైపూర్

నేరాలను అదుపు చేయడం, నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాల నిఘా అత్యంత కీలకమని శ్రీరాంపూర్ సీఐ మోహన్ అన్నారు. మండల కేంద్రంలో చెన్నూర్-మంచిర్యాల ప్రధాన రహదారిలో గురువారం ఎస్సై శ్రీధర్‌తో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో రహదారిపై ప్రయాణిస్తున్న వాహనాలపై 24 గంటల పాటు నిఘా కొనసాగుతుందన్నారు.

ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలో శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గురువారం నుండి శనివారం వరకు అమ్మవారికి నవరాత్రి ఉత్సవాలు జరుపుతారు. ఇందులో భాగంగా ఆర్కే-6 గనిలో గని మేనేజర్ తిరుపతి సతిసమేతంగా నవరాత్రి ఉత్సవాల ఆరంభ పూజ కార్యమాలు నిర్వహించారు. కార్యక్రమములో రక్షణాధికారి కాదసి శ్రీనివాస్, సంక్షేమాధికారి ఎస్.సురేందర్, ఇంజనీర్ ఆర్.మహేష్, ఫిట్ సెక్రటరీ సంగం సదానందం, డిప్యూటి జనరల్ సెక్రటరి ముస్కె సమ్మయ్య, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
ఆదిలాబాద్
5
శుక్రవారం | అక్టోబర్ 04, 2024 | www.navatelangana.com

అభ్యర్థులకు పీఆర్టీయూ ఆధ్వర్యంలో భోజనం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఆదిలాబాద్ డైట్ కళాశాలకు వచ్చిన అభ్యర్థులకు గురువారం పీఆర్టీయూ సంఘం ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన వారు వేరిఫికేషన్ కోసం లైన్లనో ఎదురు చూశారు. కాగా మధ్యాహ్నం వారికి భోజన సౌకర్యం కల్పించారు. దీంతో అభ్యర్థులు భోజనాన్ని స్వీకరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణకుమార్, ప్రధానకార్యదర్శి ఎస్.స్వామి, రాష్ట్ర, జిల్లా సభ్యులు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

అఖిల్‌ను సన్మానించిన మాజీ జడ్పీటీసీ

నవతెలంగాణ-తలమడుగు



మండలంలోని భరంపూర్‌కు చెందిన షెర్ల అఖిల్ ఎస్జీటీ ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపిక కావడంతో మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డితో పాటు గ్రామస్తులు సన్మానించారు. జిల్లాలో 6వ ర్యాంకు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు శాలువతో సత్కరించి అభినందలు తెలిపారు. ఇష్టంతో కష్టపడి చదివితే విజయాలు సాధించవచ్చని మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి అన్నారు. అదే విధంగా గ్రామంలో గల గ్రంథలయానికి ఫ్యాన్లు, పుస్తకాలు కొనుగోలు చేసి ఇస్తానన్నారు. కార్యక్రమంలో గ్రామీణ బ్యాంక్ మేనేజర్, గ్రామస్తులు కే ప్రతాప్, నరసయ్య, మాజీ ఎంపీటీసీ ఆశన్న, మేరా రమేష్ని, శ్రీనివాస్ రెడ్డి, పోశెట్టి, నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

డిజిటల్ కార్డుల సర్వే పరిశీలన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలోని లోహార గ్రామంలో గురువారం ప్రారంభమైన డిజిటల్ సర్వేను జిల్లా కలెక్టర్ రాజర్షిషా పరిశీలించారు. ఫైలెట్ ప్రాజెక్టు ప్రోగ్రాం కింద చేపడుతున్న ప్రయోగాత్మక ఇంటింటి సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఫైలెట్ ప్రాజెక్టు ప్రోగ్రాంలో ప్రతీ కుటుంబానికి సంబంధించిన అందరి వివరాలు తప్పులు లేకుండా ఇచ్చిన ఫార్మట్‌లో పూరించాలని అన్నారు. ఇంటి యజమానిగా మహిళా పేరు ఉండాలని, తదుపరి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని అన్నారు. అనంతరం మొబైల్ ఫోన్‌లో ఫొటో తీసుకోవాలని తెలిపారు. సర్వేను పకడ్బందీగా తప్పులు లేకుండా చూడాలన్నారు. కుటుంబంలో ఎంత మంది ఉన్నారో వారి వివరాలు నమోదు చేయాలని అన్నారు. నీటి సమస్య ఉందని గ్రామస్తులు తెలుపగా నీటి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ సర్వేలో ఆర్డీఓ వినోద్ కుమార్, ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి, ఎంపీఓ ఆనంద్, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేటీఆర్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



నవతెలంగాణ-ఉట్నూర్

కాంగ్రెస్ పార్టీపై ప్రతికార, హానికరమైన ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ ఆత్రం సుగుణ ఫిర్యాదు చేశారు. గురువారం మహిళలతో కలిసి ఆమె మాట్లాడారు. రాబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు నేరపూరిత కుట్ర, నిరాధారమైన, నిర్లక్ష్యపూరిత ఆరోపణలు కేటీఆర్ చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా రంజక పాలన కొనసాగటాన్ని ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయటం, హైడ్రా విషయంలో కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీపై ఆరోపణలు చేయటాన్ని ఖండించారు. రాష్ట్ర పాలనలో రాహుల్ గాంధీ ప్రస్తావన తేవడం కేటీఆర్ అవివేకానికి నిదర్శనమన్నారు. మూసీ ప్రక్షాళన విషయంలో బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, మూసి నది ప్రక్షాళన కోసం ఇంకా డీపీఆర్ రూపొందించకుండానే అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. అనవసర ఆరోపణలు చేసి మహారాష్ట్రలో జరిగే ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రతిష్టను తగ్గించే ఉద్యేశంతో స్వార్థ రాజకీయ ప్రయోజనాలకోసం బీఆర్ఎస్ కుట్ర పన్నుతుందని, వారు చేస్తున్న కుట్రను మహారాష్ట్ర ప్రజలు తిప్పి కొడతారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు రాజవ్వ, కౌసల్య, నీలాబాయి, అన్నపూర్ణ, జాడి మల్లు, కవిత, గౌరుబాయి, సరిత, వరలక్ష్మి, విజయలక్ష్మి, స్వప్న, లక్ష్మి ఉన్నారు.

కళాశాలలో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-ఉట్నూర్

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరంచి రంగురంగు పువ్వులతో బతుకమ్మలను పేర్చి తీసుకువచ్చారు. బతుకమ్మలను కళాశాల ఆవరణలో ఒక చోట చేర్చి వాటి చుట్టూ తిరుగుతూ ఆడిపాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధనరాజ్, అధ్యాపకులు శ్రీనివాసరావు, సువర్ణ, శ్రీలత, గణేష్, వినోద్, లక్ష్మణ్, సుజాత, కిషోర్, రూప, శివప్రసాద్, మల్లేష్, శంకర్, సాయి, కృష్ణ, సుగంధ బాయి విద్యార్థులు పాల్గొన్నారు.

నేరడిగొండ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. రంగురంగు పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి డీజే సౌండ్ల మధ్య ఆడి పాడారు. విద్యార్థినులు బతుకమ్మ చుట్టూ కోలాటాలు వేస్తూ సందడి చేశారు. ఇందులో ఎన్ఎస్ఎస్ పీఓ స్వామి, ప్రిన్సిపాల్ షబానా, అధ్యాపకురాలు సుజాత పాల్గొన్నారు.

కుభీర్ : మండలంలోని పార్డి (బి), పార్డి(కె), జాంగం, అంతర్ని మలేగం గ్రామంలో గురువారం బతకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు చిన్నారులు తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతకమ్మను మధ్యలో ఉంచి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బతకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. నృత్యాలు చేస్తు గ్రామానికి సమీపంలో ఉన్న వాగు వద్దకు వేళ్లి వివిధ రకాల పిండి వంటల నైవేద్యాలు సమర్పించి మహిళలు ఉపవాసాలు విడిచారు. అనంతరం బతకమ్మను వాగులో నిమ్జనం చేశారు.

రేపు నంగారా భవన్ ప్రారంభం

నవతెలంగాణ-నార్నూర్

ఈనెల 5న పౌరాఘడ్‌లో నిర్మించిన నంగారా భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని లంబాడి బంజారా ప్రజలు విజయవంతం చేయాలనీ బంజారా యువసేన మండలాధ్యక్షులు జాదవ్ దత్త గురువారం ప్రకటనలో తెలిపారు. బంజారా కాశి పోరాదేవిలో ఈనెల 5న నంగారా భవన్ ప్రారంభోత్సవానికి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ హాజరవురతారని పేర్కొన్నారు. బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం జగదంబదేవీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయాల్లో పూజలు చేసి నూతనంగా నిర్మించిన నంగారా భవన్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. జిల్లాలోని నలుమూలల బంజారా లంబాడి సమాజ్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రహసనంగా షాపింగ్ కాంప్లెక్స్ వ్యవహారం

- నెల రోజులు గడిచినా పాత డిపాజిట్ ఇవ్వలేదు
- కొత్త వారికి గదులను అప్పజెప్పరు..!



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

మున్సిపాలిటీ షాపింగ్ కాంప్లెక్స్ వ్యవహారం ప్రహసనంగా మారుతుంది. పట్టణంలోని జీపు అడ్డా, విద్యానగర్, పాత బస్టాండ్ ప్రాంతంలో కలిపి 26 షట్టర్ రూమ్‌లు ఉన్నాయి. వీటికి ఆగస్టు నెలలో వేలం నిర్వహించారు. ఆసక్తి ఉన్న వ్యాపారులు 2024-25 సంవత్సరానికి గాను ఒక్కో షట్టర్ రూమ్ రూ.60వేల చొప్పున డిపాజిట్ చెల్లించి, వేలం ద్వారా దక్కించుకున్నారు. సదరు గదులను తాజాగా పొందిన పలువురికి అధికారులు ఇంతవరకు అప్పజెప్పలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2023-24 సంవత్సరానికి సంబంధించిన పాత వ్యాపారులు వాటిని ఖాళీ చేస్తేనే తాజాగా పొందిన వారికి అప్పజెప్పే అవకాశం ఉంటుంది. అయితే పాత వ్యాపారులు గతంలో డిపాజిట్‌గా పెట్టిన డబ్బులను పురపాలకసంఘం అధికారులు ఇంతవరకు వారికి ఇవ్వలేదని, వేలం ప్రక్రియ పూర్తయి నెల రోజులు గడిచిపోయిందని పలువురు పేర్కొన్నారు. పాత డిపాజిట్ డబ్బులను ఇవ్వని కారణంగా సదరు వ్యాపారులు ఖాళీ చేయడానికి నిరాకరిస్తున్నారు. తమకు రావాల్సిన డిపాజిట్ డబ్బులు ఇవ్వకుండా ఖాళీ చేయమంటే ఎలా చేస్తామని ప్రశ్నిస్తున్నారు.

అధికారుల తీరుపై విమర్శలు

మున్సిపల్ కాంప్లెక్స్ విషయంలో అధికారులు అనుసరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. గత సంవత్సరం డిపాజిట్ చేసిన వ్యాపారులకు డబ్బులు ఇవ్వక పోవడం, తాజాగా పొందిన వారికి గదులను అప్పజెప్పని, కారణంగా ఇరువురు అద్దె చెల్లించలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయం కోల్పోయే అవకాశముంది. గత డిపాజిట్ చెల్లించడానికి ఇప్పుడు డబ్బులు లేవని, గదులను ఖాళీ చేసిన తర్వాత ఇస్తామని అధికారులు చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుంది. పాత డిపాజిట్ డబ్బులను సమయానికి ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్య సమాదానం చెప్పడాన్ని పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

నా డిపాజిట్ డబ్బులు ఇస్తలేరు



గట్ల నర్సయ్య , టైలర్ షాపు, జీపు అడ్డా

నేను గత 25 సంవత్సరాల నుంచి ఈ కాంప్లెక్స్‌లో టైలరింగ్ చేసుకుంటూ ఉపాది పొందుతున్నాను. ప్రతీ ఏడాది క్రమం తప్పకుండా అద్దె చెల్లిస్తున్నాను. ఎప్పటి లాగే గతేడాది రూ. 50వేలు డీడీ రూపంలో డిపాజిట్ పెట్టి వేలం ద్వారా రూమ్ నెం.5 ను తీసుకున్నాను. ప్రతి నెల క్రమం తప్పకుండా అద్దె కూడా చెల్లించాను. ఈ సారి వేలం పాట ఎక్కువ కావడంతో వదిలేశాను. నాకు రావాల్సిన డిపాజిట్ డబ్బులు ఎన్నిసార్లు అడిగినా అధికారులు ఇవ్వడం లేదు. రూమ్ ఖాళీ చేసిన తర్వాత ఇస్తామని బెదిరిస్తున్నట్లుగా మాట్లాడుతున్నారు. నా డిపాజిట్ డబ్బులు ఇస్తేనే ఖాళీ చేస్తాను.

రెండు రోజుల్లో ఇచ్చేస్తాం

మనోహర్‌గౌడ్, కమిషనర్

గడిచిన సంవత్సరానికి డిపాజిట్‌గా పెట్టిన డబ్బులను రెండురోజుల్లో ఇచ్చేసి రూమ్‌లను ఖాళీ చేయిస్తాం. కొత్తగా వేలంలో పొందిన వ్యాపారులకు వాటిని అప్పజెప్తాం.

అడెల్లి మహా పోచమ్మ ఆలయ చరిత్ర ఘనం





- ఆదాయం పెరిగినా సౌకర్యాలు అంతంత మాత్రమే...

నవతెలంగాణ-సారంగాపూర్

నిర్మల్ జిల్లా, సారంగాపూర్ మండలం, అడెల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన అడెల్లి మహా పోచమ్మ ఆలయం మరో పర్యటక కేంద్రంగా విరాజిల్లుతుంది. ఆలయం సమీపంలో సహ్యాద్రి పర్వతాలకు అనుకొని ఉంది. ఈ ఆలయం రెండు వేల సంవత్సరాల కింద వెలిసినట్టు ఆలయ పూజారులు పేర్కొంటున్నారు. ప్రతి యేటా అమావాస్య తర్వాత దసరాకు ముందు వచ్చే శనివారం, ఆదివారాల్లో రెండు రోజుల పాటు గంగా నీళ్ల జాతర నిర్వహిస్తారు.

శ్రీ మహా పోచమ్మ దేవాలయం గంగనీళ్ళ జాతర..

ఈనెల 5న శనివారం ప్రారంభమై ఆదివారం సాయంత్రంతో ముగుస్తుంది. పోచమ్మ దేవాలయం నుంచి శనివారం ఉదయం పాదయాత్ర ప్రారంభించి, వివిధ గ్రామాల గుండా అడెల్లి, సారంగాపూర్, యాకరపల్లె, వంజర్, ప్యారమూర్, మాదేగాం, దిలావర్‌పూర్, బన్సపెల్లి, కంజర్, మల్లాపూర్ మీదుగా సాంగ్వి గ్రామంలోని గోదావరి నది తీరాన రాత్రి బస చేసి, మరుసటి రోజు ఆదివారం రోజున ఉదయం 5గంటలకు నదిలో శ్రీ అమ్మవారి ఆభరణములను శుద్ధి చేసి, గోదావరి జలాలతో సేవాదారులు, భక్తులు గోదావరి నదిలో స్నానాలు ఆచరించి, తిరుగు ప్రయాణం పాదయాత్రగా భాజా భజంత్రీలతో ఉదయం ప్రారంభమై వెళ్లిన గ్రామాల మీదుగా అడెల్లి మహా పోచమ్మ ఆలయానికి చేరుకుంటారు. దారి పొడువునా గ్రామగ్రామాన భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. ఆలయంలో అమ్మవారికి గోదావరి జలాలతో అభిషేకం చేసి, పట్టు వస్త్రాలు ఆభరణాలు అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను అందజేస్తారు. భక్తుల సౌకర్యార్థం నిర్మల్, భైంసా డిపోల నుంచి అడెల్లి దేవాలయం వరకు బస్సు సౌకర్యం కల్పిస్తారు.

జాతరలో భక్తుల తాకిడి ఎక్కువ...

ఈ జాతర రోజుల్లో లక్షల్లో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు.జాతర ముగిశాక సంవత్సరం పొడవునా ప్రతి ఆదివారం వేలాది సంఖ్యలో భక్తులు వచ్చి కోనేటి నీటితో స్నానాలు చేసి భక్తిశ్రద్ధలతో చక్కెర బెల్లంతో బోనాలు వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. అనంతరం అమ్మవారికి ఓడి బియ్యం నూతన వస్త్రాలు సమర్పించి, కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేస్తారు.



కొనసాగుతున్న ఆలయ పునర్నిర్మాణం...

దేవాదాయ శాఖ రూ.6 కోట్లతో నిధులతో కృష్ణ శిలలతో ఆలయాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. మూడు నెలల్లో నూతన అయాలంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన ఆలయ ప్రారంభోత్సవం జరగనున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం పోచమ్మదేవి బాల ఆలయంలో పూజలందుకుంటోంది. బాల ఆలయాన్ని అధికారులు సర్వాంగా సుందరంగా తీర్చిదిద్దారు. భక్తులు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా మహారాష్ట్రలోని నాందేడ్, నాగపూర్, ముంబాయి పట్టణాల నుండి, చత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుంచి యాత్రికులు ప్రత్యేక వాహనాల్లో అధిక సంఖ్యలో ప్రతి ఆదివారం వస్తూ ఉంటారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లను చేశారు. ఆలయానికి ప్రతి ఆదివారం నిర్మల్, భైంసా డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడుస్తాయి. అలాగే ఆదిలాబాద్ జిల్లా భోథ్ నుంచి అడెల్లి ఆలయానికి నూతనంగా రోడ్డు పూర్తయింది. అక్కడి నుంచి ప్రత్యేక వాహనాల్లో వచ్చి ఉదయం నుండే కోనేటి నీటితో స్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు.

ఆలయానికి వివిధ రూపాల్లో ఆదాయం...

తలనీలాలు, వసతిగృహాలు, దర్శన్, కొబ్బరికాయ టికెట్ల రూపంలో రూ.60 లక్షలు, వ్యాపార దుకాణం టెండర్లు ద్వారా రూ.60 లక్షలు, హుండీ ఆదాయం రూ.60 లక్షలు మొత్తం రూ.1 కోటి 80 లక్షలు ఆదాయం చేకూరుతుంది.

ఆదాయం పెరిగినా సౌకర్యాలు అంతంత మాత్రమే...

ఆలయం వద్ద అటవీ అధికారులు ఏర్పాటు చేసిన నందన వనంలోకి భక్తులను అనుమతించాలి. దీంతో పచ్చని చెట్లకింద వంటలు చేసుకొని వెళ్లేందుకు వీలుగా ఉంటుంది.

యేటా పెరుగుతున్న భక్తుల సంఖ్య...

భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ సమీపంలో పార్కింగ్ ఏర్పాటు చేయాలి. వేసవి కాలంలో వచ్చి భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. వారికి తాగునీటి వసతి, వసతి గృహాలు సరిపడక, భక్తులు ప్రయివేటు వ్యక్తులు నిర్మించిన అద్దె వసతి గృహాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో ఆలయానికి వచ్చే ఆదాయానికి గండిపడుతోంది. ఆలయ సమీపంలో సులాబ్ కాంప్లెక్స్‌లు అరకొర ఉన్నందున ముఖ్యంగా మహిళలకు ఇబ్బందిగా ఉంది. యుద్ధ ప్రతిపాదికన సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.





మండపాల్లో కొలువుదీరిన దుర్గా మాతలు

నవతెలంగాణ-లోకేశ్వరం

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో దేవీ శరన్నవరాత్రులు గురువారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. ముందుగా నిర్వాహకులు దుర్గామాత ప్రతిమను డబ్బు చప్పుల నడుమ మంగళ హారతులతో గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించి మండపాల్లో దుర్గామాత అమ్మవారి ప్రతిమలను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమకు ఆయురారోగ్యాలను, ఐశ్వర్యాలను కల్గించాలని జగన్మాతను భక్తులు వేడుకున్నారు. దేవి నవరాత్రులు సందర్భంగా పలువురు తొమ్మిది రోజుల పాటు దీక్ష స్వీకరించారు.

కుభీర్ : మండల కేంద్రంతో పాటు పార్డి (బి), పల్సి, సోనారి, పార్డి-కె తదితర గ్రామాలో గురువారం దుర్గమాత విగ్రహాలను ప్రతిష్ఠించారు. మహిళలు మంగళహార్తులతో ప్రధాన విధుల గుండా శోభ యాత్ర నిర్వహించి దుర్గామాత మండపాల వద్ద విగ్రహాలకు పురోహితులతో ప్రత్యేక పూజలు చేశారు. పార్డి(బి) గ్రామంలోని సర్వజనిక్ యువజన సంఘం సభ్యులు దుర్గామాత మలదరణ వేశారు.

ఆదిలాబాద్ రూరల్ : ఆదిలాబాద్, మావల మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో గురువారం దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో దుర్గామాత దర్శమిస్తుందని నిర్వహాకులు పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు ఉపవాస దీక్షలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

మీసేవలతో ప్రజలకు మేలు



నవతెలంగాణ-ఉట్నూర్

గ్రామీణ ప్రాంతాలలో మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని దంతన్‌పల్లి గ్రామంలో నూతన మీసేవ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువగా ఉండేందుకు మరిన్ని మీసేవ కేంద్రాలను రాష్ట్రంలోని ప్రతి మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని అన్నారు. గతంలో మీసేవ కేంద్రాలు మండల కేంద్రాలలో ఉండేవని అన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రతి గ్రామంలో సాంకేతిక విప్లవాన్ని ప్రసరింపజేయడానికి పూనుకుందన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా ప్రజలకు ఎంతో లాభం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రోజురోజుకూ పెరుగుతున్న దొంగల భయం



నవతెలంగాణ-కౌటాల

రోజు రోజుకు దొంగల భయం పెరుగుతుంది, ఇల్లు వదిలి వెళ్లాలంటే జనాలు జంకుతున్నారు. మండల కేంద్రంలోని పందిర్ల శ్రీనివాస్ తన భార్యకు ఆరోగ్యం బాగా లేక వైద్యం కోసం సోమవారం సాయంత్రం మహారాష్ట్రకు వెళ్లాడు. మూడు రోజుల పాటు మహారాష్ట్రలోనే ఉన్నాడు. బుధవారం రాత్రి మండల కేంద్రంలోని ఆయన ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డారు. గురువారం మధ్యాహ్నం సమయంలో సద్మెక సదాశివ్ చూసి ఇంటి యజమాని మహారాష్ట్రలో ఉన్న శ్రీనివాస్‌కు సమాచారం ఇచ్చారు. ఇంటికి వచ్చిన యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపినా వివరాల ప్రకారం రూ.70 వేలు, ముప్పై తులాల వెండి, మూడు గ్రాముల బంగారం దొంగిలించినట్టు పేర్కొన్నాడు. ఫింగర్ ప్రింట్ సేకరించి పరిశీలించినారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నామని ఎస్సై తెలిపారు.

మహిళపై దాడి కేసు నమోదు

నవతెలంగాణ-తిర్యాణి

చేనులో గుడిసే వేసుకొని ఉంటున్న మహిళపై దాడికి పాల్పడిన ఘటన మండలంలోని దానాపూర్ గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై తీగల మాధవ్ తెలిపిన వివరాల ప్రకారం..టేకమ్ మారు భార్య మారుబాయి, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలతో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. దానాపూర్ శివారులో గుట్టపై కొంత భూమి ఉంది. అంధులో కంది, పెసరు పంట పడిస్తున్నారు. గుట్ట చాలా ఎత్తులో ఉండడటం వల్ల చెనులోనే గుడిసె వేసుకొని అక్కడే రెండు, మూడు రోజులు ఉంటాన్నారు. గురువారం వారి బంధువు టేకమ్ కన్ను ఇద్దరు కాలకృత్యాలు తీర్చుకోడానికి వెళ్ళి కొంత సమయానికి గుడిసె వద్దకి వెళ్ళి చూడగా అక్కడ టేకం మారు భార్య మారుబాయి తలపై రక్తపు గాయంతో కనపడింది. భార్యపై ఊరికి చెందిన ఆత్రం రాజు అనే వ్యక్తి కోడవలితో గొంతు కొయ్యడానికి ప్రయత్నించాడు. తర్వాత తన వద్ధ ఉన్న భడిషతో తలపై నరికాడని మారుబాయి భర్తకు చెప్పింది. భర్త మారు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

రేపు అంతర్జాతీయ ఉద్యోగ మేళా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈనెల 5న అంతర్జాతీయ ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ, శిక్షణ విభాగం ఆధ్వర్యంలో ఈ ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ మేళాతో విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్టు పేర్కొన్నారు. దుబాయ్ దేశంలో అవకాశం ఉంటుందని డెలివరీ బాయ్స్‌గా చేయడానికి పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. 21 నుంచి 41 సంవత్సరాలలోపు వారు పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, ద్విచక్ర వాహన డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. ఉదయం 10.గంటలకు హాజరు కావాలని, ఉద్యోగ మేళకు వచ్చేవారు పాస్‌పోర్ట్, ఆధార్ కార్డ్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కౌటాల

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రవిందర్ ఒక ప్రకటనలో తెలిపారు. 33కేవీ కౌటాల ఫీడర్ లైన్ మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు 4 మండలాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. సిర్పూర్, కౌటాల, చింతలమనేపల్లి, బెజ్జూర్ మండలాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

కరాటే శిక్షణకు దరఖాస్తులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆత్మరక్షణ పద్ధతులలో సుశిక్షితులైన స్త్రీ పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ ప్రణీత, సెక్టోరియల్ అధికారి ఉదయశ్రీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని 163 ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలో బాలికల ఆత్మ రక్షణ సాధనకై రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ పరియోజన పేరిట, సమగ్ర శిక్ష ఆత్మరక్షణ శిక్షణ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 17 నుండి ఫిబ్రవరి 17 వరకు దశలవారీగా నిర్వహించే కార్యక్రమం కోసం శిక్షకులను జిల్లా డీఈఓలో కమిటీ ద్వారా ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. అక్టోబర్ 8న ఎంపికకు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని సూచించారు. ఇతర వివరాలకు డీఈఓ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నేడు లేబర్ కార్డుదారులకు వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

లెబర్ కార్డు దారులకు లయన్స్ క్లబ్‌లో సీఎస్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆసిఫాబాద్ జిల్లా సెంటర్ లోలైన్స్ క్లబ్‌లో లేబర్ కార్డ్ దారులకుఉచితంగా హెల్త్ చెకప్ చేయడం జరుగుతుందన్నారు. నెలవారీ షుగర్ లెవల్స్, 32 రకాల పరీక్షలు ఉచితంగా చేయొచ్చని, వారంలోపు రిపోర్టులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.